క్లుప్తంగా

వంట సామగ్రి అందజేత



కొత్తకోట రూరల్: ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లు పడిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న వారికి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటి సామగ్రి అందజేశారు. పెద్దమందడి మండలంలోని వీరాయిపల్లిలో ఇల్లు కూలిపోయిన పలువురు బాధితులకు కలెక్టర్ ఆదేశానుసారం రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు మహ్మద్, రైతుబంధు మండల అధ్యక్షుడు రాజాప్రకాష్‌రెడ్డి వంట సామగ్రితో నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యమ్మ, సత్యం, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి సమష్టి కృషి



పెబ్బేరు రూరల్: మండలంలో కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్ పిలుపునిచ్చారు. శ్రీరంగాపురం మండలంలోని నాగసానిపల్లి, వెంకటాపురం గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన రైతు డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాములు యాదవ్, ఈశ్వరయ్య, భీమన్న, ఆశన్న, శ్రీనివాస్, ఆంజనేయులు, రాజేందర్, జయరాజు, కురుమయ్య, నారాయణ పాల్గొన్నారు.

పనుల పరిశీలన



పెబ్బేరు రూరల్: పట్టణ కేంద్రంలో చేపడుతున్న అభివృద్ధికి సంబంధించిన నిర్మాణ పనులను గురువారం ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా 6, 7వ వార్డులో శ్మశాన వాటికకు వేళ్లే సీసీ రోడ్ల నిర్మాణ పనులు, ఆస్పత్రి ఆవరణంలో కాంప్లెక్స్ మార్కింగ్ పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ ఆదిశేషు, డీఈ శ్రీనివాస్, ఏఈ రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

పాన్‌గల్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయపడిన ఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దొండాయిపల్లికి చెందిన ముత్యాలురెడ్డి ద్విచక్రవాహనంపై వనపర్తి నుంచి స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో దావాజిపల్లితండా సమీపంలో వీపనగండ్ల మండలం కల్వరాల నుంచి వనపర్తి వెళ్తున్న కారు ముత్యాలురెడ్డిని ఢీకొట్టింది. దీంతో ఆయన తల, కాలికి తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే అతడిని వనపర్తి జిల్లా ఆస్పత్రికి తరలించి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. కారు డ్రైవర్ పరారీలో ఉన్నాడు. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు పేర్కొన్నారు.

శ్రీధర్‌కు సన్మానం

వనపర్తి టౌన్: మున్సిపల్ వైస్ చైర్మన్ వాకటి శ్రీధర్‌ను బీఆర్‌ఎస్ జిల్లా పార్టీ అధికార ప్రతినిధిగా నియమించడంతో ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహం ఎదుట మహిళ సంఘం నాయకురాళ్లు శాలువా, మొక్కతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సరస్వతి, మంజు, కల్పన, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గెలుపు కోసం పనిచేయాలి

వీపనగండ్ల: మండల రైతుబంధు సమితి అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మల్లయ్య యాదవ్‌ను నియమించారు. గురువారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీరం హర్షవర్ధన్‌రెడ్డి మల్లయ్యయాదవ్‌ను అభినందిస్తూ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో గోపల్‌దిన్నె సర్పంచ్ విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిబాబా, కర్ణాకర్‌రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, శివయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

గోపాల్‌పేట: పెళ్లయిన రెండు నెలలకే వివాహిత అదృశ్యం అయిన ఘటన మండలంలోని కర్ణమయ్యకుంటతండా ఆమ్లేట్ విలేజ్ లక్ష్మీదేవిపల్లిలో చోటుచేసుకుంది. గోపాల్‌పేట ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు.. కొత్తకోట సమీపంలోని అమడబాకులకు చెందిన శ్రావణికి లక్ష్మీదేవిపల్లికి చెందిన శేఖర్‌తో రెండు నెలల క్రితం వివాహం జరిగింది. బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో శ్రావణి బయటికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో భర్త, కుటుంబ సభ్యులు తెలిసిన వారి ఇళ్ల వద్ద, చుట్టు పక్కల గ్రామాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. గురువారం శ్రావణి భర్త శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రైతు పక్షపాతి సీఎం కేసీఆర్



కత్తెపల్లి శివారులోని వ్యవసాయ పొలంలో వరి పైరుతో జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తున్న రైతులు



అమరచింతలో..



పామాపురం పీఏసీఎస్ ఆవరణలో..

అమరచింత: కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో రైతును రాజుగా చూడాలన్న సంకల్పంతోనే సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ ప్రకటించారని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, వైస్‌ఎంపీపీ బాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎస్‌ఏ రాజు, రాజేందర్‌సింగ్, రమేష్ ముదిరాజ్, నరసింహులు గౌడ్, నాగభూషణం గౌడ్, ఆశిరెడ్డి, జెడ్పీటీసీ సరోజ, సర్పంచ్‌లు సర్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్: మండలంలోని కత్తెపల్లి శివారులోని వ్యవసాయ పొలంలో వరినారు పైరుతో జై కేసీఆర్ అంటూ అక్షరాలను పేర్చి, నినాదాలు చేస్తు రైతులు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞత తెలిపారు. కార్యక్రమంలో మానస్న, సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, రైతులు, నాయకులు ఉన్నారు.

కొత్తకోట రూరల్: మండలంలోని పామాపుం పీఏసీఎస్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు వాసుదేవారెడ్డి డైరెక్టర్లు, రైతులతో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అల్లబాషా, సీఈఓ రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాన్‌గల్: సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతు పక్షపాతిగా నిలుస్తున్నారని ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికతో పాటు శాగాపూర్, చిక్కేపల్లి, అన్నారం, కదిరెపాడు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

చిన్నంబావి: రూ.19వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకటరమణమ్మ, మండల అధ్యక్షుడు ఈదన్న యాదవ్, గోవింద్ శ్రీధర్‌రెడ్డి, మధు, సర్పంచ్ రామస్వామి, చిన్నారెడ్డి, గోపాల్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి మండలంలోని సవాయిగుడెం, పెద్దగుడెం గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు రైతులతో కలసి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పురుషోత్తంరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మాణిక్యం, సర్పంచ్ కొండన్న, లక్ష్మీకాంతారెడ్డి, రాజీవ్‌రెడ్డి, రామకృష్ణ, దినేష్‌కుమార్, లక్మారెడ్డి రైతులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: పట్టణ కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి నిరంజన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, జెడ్పీటీసీ పద్మ, ఎంపీపీ ఆవుల శైలజ, మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు దిలీప్‌కుమార్‌రెడ్డి, వనం రాములు యాదవ్, నాయకులు సత్యారెడ్డి, వెంకటేష్, సంబు రాములు, శేఖర్‌గౌడ్, భారతి, బల్‌రాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సంధ్య, జెడ్పీటీసీ సభ్యురాలు భార్గవి, తిరుపతి యాదవ్, కోటిరెడ్డి, కోదండం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఆత్మకూర్: ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రభుత్వ ఆస్పత్రిలో 102 అంబులెన్స్‌కు పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో రోగులు ప్రభుత్వ ఆస్పత్రులకు రావాలంటే జంకే పరిస్థితులు ఉండేవన్నారు. కానీ సీఎం కేసీఆర్ వైద్యానికి పెద్దపీట వేస్తూ ఆస్పత్రుల్లో అత్యాధునిక పరికరాలు సమకూర్చి కార్పొరేట్ వైద్య సేవలను పేదలకు అందుబాటులోకి తెచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ బంగారు శ్రీను, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, విండో అధ్యక్షుడు కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే లక్ష్యం

దేశంలోనే రైతుల ప్రభుత్వంగా రాష్ట్రం ముందుకెళ్తుందని, రైతులు రాజులుగా బతికేలా చేసేందుకు సీఎం కేసీఆర్ నిరంతరం కష్టపడుతున్నారని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. రైతులకు రూ.లక్ష రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా గురువారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవియాదవ్ ఆధ్వర్యంలో ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి గాంధీచౌక్ వరకు రైతులతో కలిసి ఎమ్మెల్యే ర్యాలీ తీశారు. అనంతరం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



పాలెంలో పశువులకు టీకాలు వేస్తున్న సిబ్బంది

పాన్‌గల్: మండలంలోని దావాజిపల్లి, దొండాయిపల్లి గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి డా.శ్యామ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని మాందాపూర్, మల్లాయిపల్లి గ్రామాల్లో నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సత్యానారాయణ, మక్సూద్‌అలీ, బాలీశ్వర్, కుర్షీద్‌అలీ, బుచ్చన్న, చంద్రయ్య పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: మండలంలోని పాలెంలో 218 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి డాక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. దీంతో పాటు ఐఎస్‌డీ వ్యాక్సినేషన్ 46 ఆవులకు వేశామన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, తిరుపతయ్య, రాములు, కృష్ణారెడ్డి, పశువైద్య సిబ్బంది రవీందర్‌రెడ్డి, శిల్ప, గణేష్, కుత్బుద్దీన్, పుష్ప, తిరుపతయ్య ఉన్నారు.

పెబ్బేరు రూరల్: మండలంలోని తిప్పాయిపల్లిలో 246 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యురాలు మాధవి తెలిపారు. ఎల్‌ఎస్‌డీ వాక్సినేషన్ 157 ఆవులకు వేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, రైతులు మహేశ్వర్‌రెడ్డి, బిచ్చయ్య, రాముడు, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలప్పుడే హామీలు గుర్తొస్తాయా?

పెబ్బేరు రూరల్: ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజలకు ఇచ్చిన హామీలు పాలకులకు గుర్తుకు వస్తాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, మోషా ఎద్దేవా చేశారు. గురువారం సీపీఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఏడాదిలోపే మేనిఫెస్టో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు సమీపిస్తుడంతో వీఆర్‌ఏల సర్దుబాటు, రైతు రుణమాఫీ, కార్యదర్శుల క్రమబద్ధీకరణ, ఆర్టీసీ విలీనానికి ఆమోదం తెలపడంపై మండిపడ్డారు. కార్యక్రమంలో బాలస్వామి, నరసింహ, తిరుపతయ్య, వెంకటమ్మ, మధు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ విడుదల

అమరచింత: కేంద్ర కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9, 10 తేదీల్లో దేశవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల వద్ద మహాధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం మహాధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో శ్యాంసుందర్, భాస్కర్, రవీందర్, కుతుబ్, ఎర్రన్న, శ్రీను, పెంటన్న పాల్గొన్నారు.

బీసీ మహాసభల..

కొత్తకోట: అఖిల భారత జాతీయ ఓబీసీ 8వ మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను గురువారం కొత్తకోట చౌరస్తాలో బీసం సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భీమన్ననాయుడు, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరాజుగౌడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 7న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో నిర్వహించే సభకు ప్రతి బీసీ నాయకుడు కదలివచ్చి మహాసభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో శరత్‌గౌడ్, తిరుపతయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత



కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని వెల్టూర్ సమీపంలో ఎన్‌హెచ్44 పక్కన గల ఓ దాబాలో అనుమతి లేకుండా మద్యం అమ్ముతున్నారనే సమాచారం మేరకు ఎస్‌ఐ హరిప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టగా 22బాటిళ్ల బీర్లు, 12 బాటిళ్ల లిక్కర్ దొరికింది. దీంతో మద్యాన్ని సీజ్ చేసి హోటల్ యజమాని శ్రీరాములుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు



పాన్‌గల్‌లో తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్, సూపర్‌వైజర్

పాన్‌గల్: మండలంలోని చింతకుంట, మల్లాయిపల్లి గ్రామాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.నవజాత శిశువు ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు ఎంతో అవసరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆసియాబేగం అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అనూష, జయకళ, డాక్టర్ నాగరాజు, అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణులు పాల్గొన్నారు.

అమరచింత: పట్టణంలోని ఒకటో అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు క్రమం తప్పకుండా తల్లిపాలు అందించాలని అంగన్‌వాడీ టీచర్ నాగేంద్రమ్మ బాలింతలకు సూచించారు.

పెబ్బేరు: పట్టణ కేంద్రంలోని 1వ అంగన్‌వాడీ కేంద్రంలోని గురువారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ లక్ష్మమ్మ, సూపర్‌వైజర్ బాలీశ్వరమ్మ, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, ప్రేమలత, స్వర్ణలత పాల్గొన్నారు.

దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి



మాట్లాడుతున్న మీసాల మోహన్

వీపనగండ్ల: రాష్ట్రంలో దివ్యాంగులకు న్యాయబద్ధంగా రావాల్సిన అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, అర్హులైన దివ్యాంగుల నియామకం కోసం వెంటనే వారి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు మీసాల మోహన్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. దివ్యాంగుల సంస్థ నుంచి కృత్రిమ అవయవాల పరికరాలు అందజేయడం లేదని, దీంతో చాలా మంది ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 5.16లక్షల మంది దివ్యాంగులు ఉన్నారని రాజకీయంగా వారిని వాడుకోవడమే తప్పా సమస్యలను పరిష్కరించలేదని వాపోయారు. చదువుకున్న ప్రతి దివ్యాంగుడికి రూ.10 లక్షల షరతులు లేని రుణాలు ఇప్పించాలని కోరారు. వందశాతం ఉచిత బస్‌పాస్ సౌకర్యం, స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో పాండురంగాచారి, సుందరమ్మ, రాజు, సుదర్శనాచారి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ



విరాళాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

వీపనగండ్ల: వరద బాధితులకు ఆర్థికంగా భరోసా అందించాలనే సదుద్దేశంతో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో గోపల్‌దిన్నెలో ఇంటింటికీ తిరుగుతూ విరాళాలను సేకరించారు. రాష్ట్రంలో 9 జిల్లాల ప్రజలు వరదల వల్ల పూర్తిగా నష్టపోయారని, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరదల్లో నష్టపోయిన పంటలను, జరిగిన నష్టాన్ని గుర్తించి ఎకరాకు పంట నష్టపరిహారం కింద రూ.40 వేలు, మృతి చెందిన ప్రతి కుటుంబానికి రూ.25లక్షల పరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శేఖర్‌రెడ్డి, నిరంజన్, వెంకటయ్య, భాస్కర్, అబ్దుల్లా, చంద్రయ్య, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: వరంగల్ జిల్లాలో వరద కారణంగా సర్వం కోల్పోయిన బాధితులకు తమ వంతు సహకారం అందించేందుకు సీపీఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరించినట్లు ఆ పార్టీ జిల్లా నాయకుడు వెంకటేష్ తెలిపారు. కార్యక్రమంలో రాఘవేంద్ర, శ్రీనివాసులు, శేఖర్, అంజి, చందు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం స్థానిక అంబేడ్కర్‌చౌక్‌లో రూ.12,540 విరాళాలు సేకరించినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పుట్టా ఆంజనేయులు, లక్ష్మి, కురుమయ్య, మదన్, సాయిలీల, పరమేశ్వర చారి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

పాన్‌గల్: మండలంలోని జమ్మాపూర్‌లో పొలంతో పాటు ఇంటి పక్కన ఉన్న బాట విషయంలో ఇద్దరి మధ్య జరిగిన ఘర్షణ చోటు చేసుకోవడంతో గురువారం వారిపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ రాంచంద్రయ్య తెలిపారు. హెచ్‌సీ తెలిపిన వివరాల ప్రకారం జమ్మాపూర్‌కు చెందిన రాచూరి చంద్రయ్య, రాచూరి ఆంజనేయులు పాత కక్షలతో బుధవారం ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు.దీంతో రాచూరి చంద్రయ్య భార్య నర్సమ్మపై ఆంజనేయులు కుటుంబ సభ్యులు దాడి చేశారని, రాచూరి ఆంజనేయులుపై రాచూరి చంద్రయ్య కుటుంబ సభ్యులు దాడి చేసి గాయపర్చినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై ఇరువురిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు జరుపుతున్నట్లు హెచ్‌సీ పేర్కొన్నారు.

14 రోజుల రిమాండ్

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలో మహిళలను లైంగికంగా వేధించిన వ్యక్తికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్‌ఐ శ్రీహరి తెలిపారు. ఎస్‌ఐ కథనం ప్రకారం.. ఖిల్లాఘనపురంలో ఇద్దరు మహిళలను మేనమామ కొడుకు శంకర్ తరుచుగా లైంగికంగా వేధించేవాడు. ఎన్ని సార్లు చెప్పినా వేధింపులు మానక పోవడంతో మహిళలు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పాన్‌గల్ ఎస్‌ఐగా వేణు

పాన్‌గల్: మండల నూతన ఎస్‌ఐగా వేణు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న రవిప్రకాష్ వీపనగండ్లకు బదిలీ కాగా ఆయన స్థానంలో ఎస్పీ కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న వేణు ఇక్కడికి బదిలీపై వచ్చారు.

మొక్కలను సంరక్షించాలి

పాన్‌గల్: హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించడం అందరి బాధ్యత అని ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పెద్దగుట్టపై హరితహారంలో మొక్కలను నాటారు. టెక్నికల్ అసిస్టెంట్ నరేస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రఘు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

తోటల పెంపకానికి ప్రోత్సాహకాలు

ఖిల్లాఘనపురం: గ్రామీణ ప్రాంతాల్లో తోటల పెంపకం చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని ఎంపీడీఓ విజయ్‌కుమార్ సిబ్బందికి సూచించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం పండ్ల తోటల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, బీసీ ఇతర రైతులకు 90 శాతం సబ్సిడీతో మొక్కలు, డ్రిప్పు తదితర అన్ని రకాల సామగ్రిని ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ రాజు, ఏపీఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

బైక్ దొంగలు దొరికారు

కొత్తకోట రూరల్: మండలంలోని పామాపురం, రామకృష్ణాపురం గ్రామాల్లో మంగళవారం రాత్రి రెండు బైక్‌లు చోరీ జరిగినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్‌ఐ మంజునాథ్‌రెడ్డి రెండు రోజులుగా పట్టణ కేంద్రంలో పూర్తి స్థాయిలో వాహనాల తనిఖీలు చేపట్టారు. అందులో భాగంగానే గురువారం ఉదయం సాయిబాబా ఆలయం సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా బైక్‌పై ముగ్గురు వెళ్తుండటంతో అనుమానం వచ్చి ఆపి బైక్‌కు సంబంధించిన పత్రాలు అడగడంతో ఎలాంటి పత్రాలు చూపలేదు. దీంతో వారిని స్టేషన్‌కు తీసుకెళ్లి తమదైన శైలిలో విచారణ చేయగా బైక్‌ను దొంగించడంతో పాటు రామకృష్ణాపురం, పామాపురం గ్రామాల్లో చోరీకి గురైన బైక్‌లను తామే చోరీ చేసినట్లు వారు ఒప్పుకున్నారు. ఈ దొంగతనంలో ఆత్మకూర్ పట్టణ కేంద్రానికి చెందిన బోయ రమేష్, బర్రెమోని రాజు, మక్తల్ మండలం ముష్టిపల్లికి చెందిన జైనీ శివకుమార్ ఉన్నట్లు తేలిందన్నారు. వీరు దొంగిలించిన నాలుగు బైక్‌ను స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ మంజునాథ్‌రెడ్డి తెలిపారు.

పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వద్దు

పెబ్బేరు రూరల్: పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుదర్శన్ అన్నారు. గురువారం వనపర్తి మండలంలోని కిష్టగిరిలో కంపోస్టు షెడ్డు, వైకుంఠధామం, శానిటేషన్, పల్లె పకృతివనాన్ని పరిశీలించారు.

వడ్డీతో రుణమాఫీ చేయాలి

కొత్తకోట: రైతులకు రూ.లక్ష రుణమాఫీ వడ్డీతో కలిపి చేయాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణంపై వడ్డీ కూడా ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లించాలని, ప్రభుత్వ అసమర్థత వల్ల నాలుగేళ్లుగా వడ్డీలు కట్టలేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. 2018 ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిన సీఎం కేసీఆర్ రైతుల ఓట్లు అడిగే హక్కు లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాగన్న సాగర్, మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బాస్‌బ్రాండ్ చోరీ

పెబ్బేరు రూరల్: జిల్లాకేంద్రంలోని ఖాసీంనగర్‌లో ఉన్న ఎయిర్‌టెల్ 4జీ సిగ్నల్ బాస్‌బ్రాండ్ గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు సెక్యూరిటీ సూపర్‌వైజర్ ఆంజనేయులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వనపర్తి రూరల్ ఎస్‌ఐ నాగన్న గురువారం తెలిపారు. ఆయన కథనం మేరకు.. 15 రోజుల క్రితం టవర్ షట్‌డౌన్ అయినట్లు మెస్సేజ్ రాగా.. చూసుకోకపోవడంతో ఆగస్టు 1న కార్యాలయం నుంచి ఫోన్ చేశారని వివరించారు. వెళ్లి చూడగా బాస్‌బ్రాండ్ కనిపించ లేదని, చుట్టుపక్కల వెదికినా కనిపించకపోవడంతో ఫిర్యాదు చేశారని చెప్పారు. దీని విలువ రూ. 40 వేల వరకు ఉంటుందన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



వీపనగండ్లలో చిన్నారులకు నులిపురుగు నివారణ మాత్రలు వేస్తున్న వైద్యాధికారులు



పాన్‌గల్‌లో నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న డా పరిమళ

పాన్‌గల్: పిల్లల ఎదుగుదలకు నులిపురుగుల నివారణ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డా.పరిమళ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బాలికలకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శరీరంలో నులిపురుగుల వలన పిల్లల జీవన నాణ్యత తగ్గి మానసిక ఎదుగుల కుంటుపడుతుందన్నారు. నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవడంతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఏడాది నుంచి 19 ఏళ్ల పిల్లలందరికీ నివారణ మాత్రలు వేయాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యులు హరినాథ్‌రెడ్డి, హరీష్, సీహెచ్‌ఓ రామయ్య, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వీపనగండ్ల: నులి పురుగులు లేని సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మండల వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. గురువారం ప్రపంచ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పసిపిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సహాయ వైద్యాధికారి రాజశేఖర్ పాల్గొన్నారు.

నులి పురుగులను నివారిద్దాం

ఆత్మకూర్: నులిపురుగుల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు అన్నారు. గురువారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, వడ్డెగేరి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అశ్విన్‌కుమార్, తబస్సుం, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రవియాదవ్, వైద్యులు శరత్, వసంత, ఆరోగ్య పర్యవేక్షకులు సురేందర్‌గౌడ్, సామ్రాజ్యలక్ష్మి, నాయకులు మోసీన్, వైద్యసిబ్బంది ఉన్నారు.

పెబ్బేరు రూరల్: పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని కొత్త సూగూరులో జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైద్యాధికారి రాకేష్‌రెడ్డి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కర్రెస్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య, ఏఎన్‌ఎంలు వెంకటమ్మ, శారద, నాయకులు దిలీప్‌కుమార్‌రెడ్డి, ఆశాలు ఇందిరమ్మ, అంగన్‌వాడీ టీచర్లు ఉమామహేశ్వరి, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. రేవల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీలు సంధ్య, సేనాపతి, జెడ్పీటీసీ సభ్యురాలు భార్గవి, రేవల్లి సర్పంచ్ గౌతమి పాల్గొన్నారు.

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండలంలోని మనిగిళ్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను హెచ్‌ఎం శంకర్‌గౌడ్ వేశారు.

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఎంపీపీ గాయత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు రాముడు, పవన్‌కుమార్, ఎంపీహెచ్‌ఓ శివారెడ్డి, ఏఎన్‌ఎం శ్రీదేవి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నంబావి: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలతో పాటు పలు పాఠశాలల్లో విద్యార్థులకు డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నులి పురుగుల మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు రాధిక, రామేశ్వరి, ఉపాధ్యాయులు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.